# మృత్యునవ్వు

## రామా చంద్రమౌళి

ఏ క్షణాన మృత్యువు కబళిస్తుందోనన్న భయం గుండెల్లో తుఫానై గర్జిస్తోంది.

ఎవరి ముఖాల్లో చూసినా భయమే.

వీధుల్లో

ఏ రోడ్డు చూచినా ఏ గోడ చూచినా ఏ మనిషిని తట్టినా బుసలుకొట్టే భయం.

పంజాబ్‌లో వీధి వీధి అగ్నిగుండమై

రోడ్లపై రక్తం ధారలుగా ప్రవహిస్తున్న వేళ.

సాధారణ జనాన్ని పాశవికంగా ఏ మూలనుండో ఏ మృగమో పైబడి చీల్చి చెండాడి చంపి రక్త మాంసాలను కకావికలుగా వెదజల్లి బీభత్సం సృష్టించే రీతిలో ఏ టెర్రరిస్ట్ ఏ మూలనుండి తుపాకీ గుళ్ళను కురిపిస్తాడో ఎవరి గుండెలు బెలూన్‌లా ఠప్‌మని పగిలిపోతాయో తెలియని దౌర్భాగ్యపు కాళరాత్రి.

మిగతా దేశమంతా తలవంచుకుని చేతులు ముడుచుకుని అసమర్థతతో పాతుకుపోయి దిక్కుమాపులు చూస్తున్న వేళ

జీవితమంటే సాహస మని—

సాహసమంటే ఎదుర్కోవడమేనని—

నిప్పుల దారిలోకి చొచ్చుకుపోవడమే బ్రతుకని విశ్వసించే నేను

ఆ రోజు సాయంత్రం నాలుగ్గంటలకు హోసియార్‌పూర్ నుండి బయలుదేరి గురుదాస్‌పూర్ జిల్లా గుండా బటాలా మీదుగా పఠాన్‌కోటకు చేరాల్సిన బస్సులో ఒంటినిండా బ్లాంకెట్‌ను కప్పుకుని చలికి గజగజా వణికిపోతూ, భయంతో కంపించిపోతూ ఓ మూల కూర్చుని ఉన్నాను.

అసలు పంజాబ్‌లో ఏమి జరుగుతున్నదో ఫస్ట్‌హేండ్ ఇన్‌ఫర్మేషన్ పంపిద్దామని ఆంధ్రప్రదేశ్‌నుండి వెలువడే ఓ తెలుగుదినపత్రికా విలేకరిగా ఎంతో ధైర్యంతో, ఉత్సాహంతో వారంక్రితం గంగానగర్‌నుండి సర్వే ప్రారంభించిన నేను నిజానికి ఇక్కడి పరిస్థితులను చూసి విపరీతంగా చలించిపోయాను. ఊహించనంత సిగ్గుపడ్డాను. ప్రస్తుతం భయపడుతున్నాను ఈ దేశం ఏమవౌతుందోనని.

ఎటు చూసినా రాక్షసత్వం.

విశృంఖలత్వం పెచ్చుపెరిగి వికృతాకృతి దాల్చిన అరాచకం.

ఎవరిపై ఎవరికీ అదుపులేని విచ్చలవిడి తనం.

సమస్యలను... సృష్టించింది రాజకీయ నాయకులు.

పచ్చని నేలపై మంటలను రేపింది రాజకీయ నాయకులు.

మనిషిలో నిద్రించే రాక్షస సమూహాలను తట్టిలేపి మనుషుల రక్తమాంసాలు తిని చూపించి మచ్చిక చేసి మెడలో పాములను వేసుకుని కాటువేస్తోందని గగ్గోలు పెడుతున్నదీ రాజకీయ నాయకులే.

రాజకీయాలు వ్యక్తిపరమై స్వార్థపరమై, నైతిక విలువలను పూర్తిగా కోల్పోయి వికారమైన ప్రమాదమ్ముగ సందోహంగా ఉంది పరిస్థితి.

మతం పేరిట యువకుల నరాల్లో విషాన్ని నింపారు.

ఎప్పుడైనా ఎవ్వరినైనా చంపేయాలన్న, పని చేయకుండానే రాజీ 'మనీ'తో సులువుగా గడిపేయడాన్ని, రౌడీయిజాన్ని జీవనోపాధిగా చేసుకునే సంఘ మూకలకు మంచి ఆహారం, విస్తృతంగా ఆయుధాలూ దొరికాయి.

ఏ పని పాటాలేకుండా తిరిగే రోడ్డువార పకరాతు,

పిక్ పాకెటీర్ల దగ్గర్నుండి, నిరుద్యోగ యువకులదాకా,

మతోన్మాదం పూర్తిగా మెదడుకెక్కిన వాళ్ళు,

తెలియని తనంతో రాజకీయ నాయకుల, మతప్రవక్తల బోధనలతో చదరంగంలో పావులుగా మారిన వాళ్ళు—

వీళ్ళందరూ టెర్రరిస్ట్‌లు.

అన్నింటికన్నా అతిముఖ్యమైన మానసికాంశం ఒకటి ఈ పంజాబ్ సమస్యలో ప్రధానంగా నాకు కనిపించింది.

ఒక యువకుడు ఒట్టి ఖాళీ జేబులతో మనతో మాట్లాడుతున్నప్పటికీ, జేబులో ఓ వేయి రూపాయలతో మాట్లాడుతున్నప్పటికీ, జేబులో వేయి రూపాయలూ, ఓ పిస్టల్‌తో మాట్లాడున్నప్పటికీ వైఖరిలో ఎంతో భేదం కనబడ్తుంది. పైన చెప్పిన మూడవ స్థితిలో ఉన్నవాడు రాక్షస మైకంలో ఊగిపోతూంటాడు. నరాల్లో ఉడుకురక్తం జీవ్వుమంటూంటే జేబులోని రివాల్వర్ "కమాన్ యూజ్‌మి ... షూట్ సంబడీ — క్విక్" అని అరుస్తూ ఉక్కిరి బిక్కిరి చేస్తూంటుంది.

రక్తదాహం ఆ క్షణం ఓ బిందువులా అంకురించి లిప్తలో ఆకాశమంత ఎదిగిపోతుంది. పైగా ఎదుటి మనిషిని ఊర్కే ఉబుసుపోకకు సరదాగా కాల్చిచంపితే పట్టుకుని కఠినంగా శిక్షించే వ్యవస్థ గానీ, అవకాశాలుగానీ లేవు. పోతూ పోతూ ఏ స్త్రీ మూర్తినో, ఏ బడికిపోయే కుర్రాడినో, ఏ వాకింగ్‌కు పోయే వృద్ధున్నో చంపి సరదాగా నడిచిపోవడం రాక్షస టెర్రరిస్ట్‌లకు ఓ ఆటయింది.

ప్రభుత్వ యంత్రాంగం నిండా మొద్దు నిదుర,

అవినీతి,

ఇంటి దొంగలు— మళ్ళీ మతపిచ్చి.

హిందూ— సిక్కు ఫీలింగ్,

చిలికలు చీలికలైన రాజకీయవర్గాల పరస్పర హత్యా రాజకీయాలు,

మేధావుల అసమర్థమైన మౌనం—

ఇన్నీ కలిసి పంజాబ్ రోడ్లు రక్తంతో తడిచి గాలి వాసనకేకంతోకంపి వీధులు ప్రాణభయపు మృత్యునీడలలో కంపించి రక్షణలేక, మాన ప్రాణాలకు కనీస భద్రత లేక జనం చూపులనిండా భయంతో,

మౌనంగా ఆక్రందించే చూపులతో—

సభ్య ప్రపంచాన్ని చూస్తున్నారు— చేయూతకోసం, సానుభూతికోసం ఓదార్పుకోసం—

అన్నింటికన్నా చిత్రమైన పరిణామమేమంటే,

వీధుల్లో గ్రామాల్లో ప్రక్క ప్రక్కనున్నహిందూ సిక్కు కుటుంబాల మధ్య అణుమాత్రంకూడా వైషమ్యాలులేవు. వ్యాపారుల్లోగాని ఉద్యోగుల్లో గాని ఎక్కడా రవ్వంతకూడా మత విద్వేషం లేదు.

విచ్చలవిడిగా అరాచకశక్తులు జనాన్ని విధ్వంసంచేసి, దోపిడీలను, హత్యలను, దొంగతనాలను కొనసాగిస్తున్నారు.

ఉదాసీనత ఇక ఆ రాష్ట్రానికి మరణాన్ని ప్రసాదించే స్థితికి చేరి కూపంలో కొట్టు

> అందులోనుండి ఒకడు డ్రైవర్ దగ్గరికి వెళ్ళి ఏదో చెప్పాడు. బస్సు కదిలింది. తర్వాత అర్థమైంది వాళ్ళు బి.ఎస్.ఎఫ్ జవాన్లని. వరుసగా బస్సులోని ప్రయాణికులందరినీ తనిఖీ చేస్తున్నారు ఆయుధాలకోసం.

మిట్టాడుతోంది.

క్షణక్షణంహత్యల వార్తలు—

బాంబు ప్రేలుళ్ళు— దోపిడీలు— గృహదాహాలు.

హత్య కక్షలు— సాధింపులు... దుర్భర మారణకాండ—

ఎన్ని ఫోటోలు తీశాము. ఎంత రిపోర్ట్ రాశాము. ఎన్ని కన్నీళ్ళు కార్చాము. ప్చ్.

ఈ నాగరిక ప్రపంచంలో యింత పాశవికమైన అరాచకత్వం నువగలుగుతున్న స్థితికే సిగ్గు.. సిగ్గు. సిగ్గువిసిస్తోంది.

రక్తం జ్వలిస్తోంది. పౌరుషం నరనర్నా తొక్కుతోంది.

బట్ వాట్ టు డు— ఒట్టి నిస్సహాయత.

జనం సుసంఘటితమై తమను తాము రక్షించుకోవడమో లేక అర్థరహితమైన చావుకు లొంగిపోవడమో యిక ఎక్కడ జరగాలి.

"రోఖ్‌దో గాడీకో—" రోడ్డుపైనుండి గర్జన.

ఉలిక్కిపడ్డాను.


మసక చీకటి పడబోతుండగా.. ఎదురుగా రోడ్డుపై నలుగురైదుగురు ఖాకీ దుస్తుల మనుషులు అస్పష్టంగా.

బటాలా యింకా నాల్గయిదు ఫర్లాంగులుందంతే.

గుండె దడదడలాడుతోంది.

డ్రైవర్ మెల్లగా బస్సును స్లోచేసి వాళ్ళముందాపాడు.

ఆ నలుగురు గబగబా డోర్ తెరుచుకుని లోపలికి ఎక్కారు. అందులో నుండి ఒకడు డ్రైవర్ దగ్గరికి వెళ్ళి ఏదో చెప్పాడు. బస్సు కదిలింది.



తర్వాత అర్థమైంది వాళ్ళు బి.ఎస్.ఎఫ్ జవాన్లని.

వరుసగా బస్సులోని ప్రయాణీకులందరినీ తనిఖీ చేస్తున్నారు ఆయుధాలకోసం.

బస్సు వెళ్తూనే ఉంది.

అప్పటే బస్సులో జనం పల్చగా ఉన్నారు. ఏ నలుగురైదుగురో స్త్రీలు. వాళ్ళవెంట ఇద్దరు ముగ్గురు పిల్లలు. మిగిలిన ఇరవై రెండు మంది పురుషులు.

బస్సు ముందువరుసలోని పది పన్నెండు మందిని చెక్ చేశారంతే— బటాలా సిటీలోకి బస్సు ప్రవేశించింది. తనిఖీ ఆగిపోయింది. మరో ఐదు నిముషాల్లో బస్‌స్టేషన్ రాగానే బి.ఎస్.ఎఫ్ వాళ్ళు దిగిపోయారు.

మళ్ళీ హృదయంలో పీకుడు.

చీకటి నగరాన్ని ముంచేసింది. వీధుల్లో లైట్లు వెల్గుతున్నాయిగాని జన సంచారం దాదాపులేదు.

పఠాన్‌కోట్‌కు యింకా నాలుగు గంటల ప్రయాణం.

బస్‌స్టాండ్‌లో కోలాహలం అసలే లేదు. తప్పనిసరైతే తప్ప ప్రయాణాలు పెట్టడం లేదెవరూ. దుకాణాలను చీకటి పడకముందే కట్టేస్తున్నారు. ప్రతి వీధి మలుపుపై ఓ పోలీసుల గుంపు [illegible] కంపు.

ఎక్కడ చూసినా మృత్యుచ్ఛాయలే.

నెమ్మదిగా దిగి స్టాండ్‌లో ఈవినింగ్ ఎడిషన్ 'నవ భారత్ టైమ్స్' కొన్నాను.

హెడ్‌లైన్స్‌లో "ఫిఫ్టీన్ పీపుల్ షాట్ డెడ్ ఎట్ ముక్తసర్" అని ఉంది. ఒళ్ళు జలదరించింది.

దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించి జనం సుఖసంతోషాలతో ఉండాలంటే ప్రజల్లో తమ దేశంపట్ల నిజాయితీతో కూడిన ప్రేమైనా ఉండాలి లేదా తప్పుచేస్తే ప్రభుత్వం దండిస్తుందన్న భయంతోకూడిన క్రమశిక్షణయినా ఉండాలి. ఐతే దురదృష్టవశాత్తు ఈ దేశంలో ఈ రెండూ లోపించి భయంకరమైన నిస్సత్తువ అంగాంగంనిండా నిండిపోయింది.

ఏ ఇద్దరో ముగ్గురో కొత్త ప్యాసెంజర్స్ ఎక్కారు బస్సులోకి బటాలాలో. పల్చగా మంచుపొగలు కమ్ముకొస్తుండగా చీకటిలో బస్సు మళ్ళీ

బయలుదేరింది.

పూర్తిగా వెనుకసీట్లో ఒదిగిపోయాను నేను మెడలోని కెమెరాను సంచిలో సర్ది నెత్తిపై ఉన్న టోపీని సవరించుకుని ఒంటినిండా బ్లాంకెట్‌ను సరిచేసుకుని కళ్ళు మూసుకున్నాను. మనసునిండా ఆర్తనాదాలు. రక్తచిత్రాలు, మెషిన్‌గన్ చప్పుళ్ళు— వికృతమైన జ్ఞాపకాలు.

నిట్టూర్పులు

బస్సు యొక్క ఎడతెగని గుర్‌ర్‌ర్.. ర్.. ర్... చప్పుడు.

అయితో కూడిన ఊపు.. పరుగు.

బస్సు ఊరి పొలిమేరలు దాటి — పొలాలు, పైర్లు, చీకట్లో చొచ్చుకొస్తున్న కత్తిపదునులో చలిగాలి.

పది నిముషాలు.

ఇరవై...

వలభై...

నిద్రమత్తు పొరల్లా కమ్ముకొస్తోంది.

ప్రక్కన కూర్చున్న సిక్కు, మధ్య వయస్కుడు ముఖం నిండా ఒట్టి శూన్యంతో మూటగా ముందుకు చూస్తున్నాడు. కొన్ని గంటల నుండి అతని ప్రక్కన అతనిలాంటివాడే అదే ఫక్కీలో ఉన్నవాడు ఇంకొకడు.

అందరి ఒంటిమీద మందమైన ఉన్ని శాలువలు.

కళ్ళు మూసుకున్నాను. ఎప్పుడు నిద్రజయించిందో తెలియదు.

కల ఏదో ముంచుకొచ్చే పొగమంచులా కబళించి హృదయాన్ని గుబగుబలాడిస్తూంటే.

బస్సు సడెన్ బ్రేక్‌తో ఆగి కుదిపివేయడంతో ఉలిక్కిపడి,

"కమాన్ గెటప్.. నీచే ఉత్‌రో..."

గర్జన—

ఎదుట భయంకరమైన అకృత్యం జరుగుతోంది.

ఒక సిక్కు ఓ స్త్రీమూర్తి మెడమీద స్టెన్‌గన్ పెడిపెట్టి బయటికి నెట్టేస్తున్నాడు... ఆమె చంకలోని పిల్లాడు ఎగిరి ఎక్కడోపడి .. ఆమె తట్టుకుని దబాలున బోర్లాపడి అరుపులు.. కేకలు.. ఏడ్పులు.

ప్రాణభయంతో ఆక్రందనలు.

నా నరాల్లో భయం మంచు తీగెలను నింపి... కదలలేని నిస్సత్తువ మనసు మొద్దుబారిపోయి., అయోమయమైన అచేతనత్వం.

"పురాలోగ్ నీచే ఆవ్" కేక—

తడుస్తున్న పాదాలు... దిగుతున్నాను.

యిందాక క్రిందపడ్డ మాతృమూర్తి పిల్లాడిని గుండెల కదుముకుని ఏడుస్తూ చూస్తోంది.

బస్సు డ్రైవర్ సిక్కు. చాటుగా ఒదిగి నిలబడ్డాడు.

చుట్టూ చీకటి. బస్సు ఓ కల్వర్ట్ దగ్గర ఆపబడింది. హెడ్‌లైట్స్ వెలుగులో జరుగబోతోంది మారణహోమం. బస్సు వెనుక అప్పటిదాకా ఫాలోఅయి వచ్చినట్టున్న స్కూటర్ ఓ పది గజాల దూరంలో ఆగి ఉంది. దానిపైన ఓ సిక్కు యువకుడు తాపీగా సిగరెట్టు కాల్చుకుంటూ కూర్చున్నట్టు లీలామాత్రంగా కనిపిస్తోంది.

నీచ హత్యాకాండ పూర్తిచేసి పారిపోవడానికి చేసుకున్న ఏర్పాటన్నమాట—

అప్పటిదాకా నా ప్రక్కన కూర్చున్న యిద్దరే— ఉగ్రవాదులు.

ఒకడు చకచకా ఒక్కరొక్కరి దగ్గరికే వెళ్ళి ఒక్కో హిందువును వేరు చేస్తూ గుంపుగా ప్రక్కకు జరుపుతున్నాడు. వరుసగా నిలబడమని ఆజ్ఞాపిస్తున్నాడు.

మెదడులో ఆలోచనల విస్ఫోటనం జరుగుతోంది.

చావు తప్పదని స్పష్టంగా తేలిపోయింది.

దాదాపు పదహారు మంది స్త్రీలు, పురుషులు, పసివాళ్ళు యింకో రెండు నిముషాల్లో తుపాకీ గుళ్ళకు బలై రక్తపుటేర్లలో సమాధి కాబోతున్నారు.

ఏం చేయాలిప్పుడు... ఎలా తప్పించుకోడం?

అసలు తప్పించుకునే మార్గమేదైనా ఉందా!

"చల్ బే క్యా సోచ్‌తా హై" తుపాకీ మడమతో డొక్కలో పొడిచి క్యూ దిక్కు తోశాడు నన్ను.

తూలి పడబోయి— నిదానించుకుని,

ముఖాలపై బడ్తున్న వెలుగులో అందరికళ్ళలోనూ మృత్యుభీతి.

సిక్కు తెగకు చెందిన స్త్రీలు మిగతావారు బస్సు చాటికి పదిగి బిక్కు బిక్కుగా జరుగబోయే ఘాతుకాన్ని వీక్షించడానికి సిద్ధమౌతున్నారు.

ఏం జేయుగలను... ఎలా... ఎలా...

కోట్ల డైనమెట్ల విస్ఫోటనాలు... మెదడులో,

అప్పటికే ఎందరో భయంతో దాదాపు చచ్చిన స్థితిలో ఉన్నారు.

వరుసగా అందరినీ నిలబెట్టడం అయిపోయింది. హత్యా కార్యక్రమాన్ని జరిపేందుకు తొందర పడ్తున్నారిద్దరూ. దూరంగా జరిగి ఇక స్టెన్‌గన్‌లను మా వైపు ఎక్కు పెడ్తున్నారు.

తెగింపు తన్నుకొస్తోంది కట్టలు తెంచుకుని. కానీ ఏం జేయడం. ఎలా రక్షించుకోవడం... ఎలా వీళ్ళను రక్షించడం.

పాయింట్ బ్లాంక్ రేంజిలో మృత్యువు.

గన్స్ గురిపెట్టబడ్డాయి.

కళ్ళు మూసుకున్నాను ఓటమినీ, మృత్యువునూ అంగీకరిస్తూ.

సరిగ్గా ఆ క్షణ సహస్రంలో ఓ అద్భుతం జరిగిపోయింది.

అప్పటిదాకా ఈ తతంగాన్ని గమనిస్తున్న ఓ సిక్కు మాతృమూర్తి చటుక్కున తన చేతిలోని బిడ్డను యిద్దరు టెర్రరిస్టులపైకి విసిరి తనూ సింహంలా వాళ్ళపైకి లంఘించింది. అప్పుడే అప్పటిదాకా క్రింద పడిఉన్న హిందూ తల్లికూడా సరిగ్గా అదే విధంగా చంకలోని బిడ్డతో విజృంభించి పైకి దుమికింది. అయితే అప్పటికే కాల్పడం ప్రారంభం కావడంవల్ల ఆ యిద్దరు స్త్రీమూర్తుల శరీరాల గుండా బులెట్లు మెరుపుల్లా దూసుకుపోయి తూట్లు తూట్లు చేశాయి. ఒక బాలుని చావుకేక కూడా వినిపించింది. దొరికిన ఈ క్షణం వెసులుబాటును అవకాశం తీసుకుని చొచ్చుకుపోయాను రయ్‌మని.

చావు ఎలాగూ తప్పదన్న మొండి తెగింపు అది.

వెనక సిక్కు హిందూ అన్న తేడాలేకుండా



## అసలు విషయం


ఇంటాయన యింటి అద్దె చెప్పగానే నిస్తుపోయాడు సుదర్శనం—

"అదేంటండీ? పై అంతస్తులో గదయితే మూడొందలూనూ, కింద గదయితే వందనా? యింత తేడా ఎందుకు?"

"అదంతేనయ్యా, ఈ యింటి పక్కనే లేడీస్ స్విమ్మింగ్ పూల్ సెంటర్ వుంది" అసలు విషయం చెప్పాడు.

—జి.రాము (నందిగామ)

**తర్వాత**





## గుర్తింపు

"మీ ఆయన ఎవర్తో న గలాడివేసుకుని రోడ్లంట తిరుగుతున్నాడు. నీకింకా తెలీదా?" పారిజాతం అడిగింది పద్మనిని.

"తెల్సు"

"ఏంటే? తెల్సా? తెల్సికూడా మీ ఆయన్ని మరి అదుపులో పెట్టుకోవేం?"

"మా ఆయన్ని మీ మహిళా మండలి వాళ్ళు గుర్తించాలని నేనే ఆయన్ని అలా తిరగమన్నా యిక రేపట్నుంచి అవసరం లేదన్నమాట" తేలిగ్గా వూపిరి తీసుకుంటూ అంది పద్మిని.

—జి.రాము (నందిగామ)

మూకుమ్మడి ప్రజ్వలనం. క్షణకాలంలో

ఒక టెర్రరిస్టు క్రిందపడిపోయాడు—

మరొకడి చేతిలోని స్టెన్‌గన్ జారిపడింది. ఐతే ఈలోగా యింకో ఇద్దరి శరీరాలు ముక్కలు ముక్కలైనాయి.

ఒక పాసింజర్ క్రింద పడ్డ స్టెన్‌గన్ తీసుకుని ఒకని గుండెల్లో పేల్చాడు.

ఇంతలో రోడ్డుపై ఏదో లారీ వస్తున్నట్లు కనిపించడం. అప్పటిదాకా చెట్టు కింద స్కూటర్‌పై వేచిఉన్న మరో టెర్రరిస్టు రివ్వున రంగప్రవేశం చేసి రెండోవాణ్ణి లాక్కుపోవడం.. వెళ్తూ వెళ్తూ ఒకడు కాలి ప్రక్కనుండి సర్రున బయటికి లాగిన గొడ్డలిలాంటి పదునైన ఆయుధంతో నా చేతిపై వేటువేయడం

నరాలు తెగిపోయి...

రక్తం పాతాళగంగలా చిమ్ముకు రావడం,

స్కూటర్ స్టార్టయిన చప్పుడు దూరంగా వస్తున్న లారీ లైట్లు దగ్గరవుతూండడం

వెలుగులో.. రక్తంమడుగు నడుమ ముగ్గురు స్త్రీలు... ఇద్దరు మగవాళ్ళు... ఒక బాలుడు...

కేకలు... అరుపులు...

ఎర్రగా రక్తం. నా శరీరంనుండి కుడిచేయి విడిపోతున్న ఫీలింగ్... ప్రపంచం గిర్రున తిరుగుతున్నట్టు ప్రళయం... అచేతనత... స్పృహ... పోతోంది.

చీకటి.

నిండా మృత్యు నిశ్శబ్దం

ఒ..రి..గి ..పో..తు..న్నా..ను.

* * * *

రైలు మహా వేగంతో పరుగెడుతూనే ఉంది.

హృదయం నిండా గడ్డకట్టిన స్తబ్దత.

నెల రోజులు పంజాబ్‌లో గడిపిన జ్ఞాపకాలు భయంకరమైన పీడకల—

ఆ రోజు రాత్రి స్పృహకోల్పోయి కళ్ళు తెరిచే సరికి, హాస్పిటల్—

"ఏడుగురి మృతి — టెర్రరిస్టుల దాడిలో" అన్న వార్త.

తామందరినీ కాపాడి ప్రాణదానం చేసిన సిక్కు మాతృమూర్తి పేరు అమర్‌జిత్ కౌర్ అన్న ఇన్‌ఫర్మేషన్,

అమర్‌జిత్ కౌర్ ఆమె భర్త ఆరోజు రాత్రి దాడిలో మరణించారు. వాళ్ళ ఒక్కగానొక్క ఏడాది కూతురు మాత్రం గాయపడి బ్రతికి — ప్రక్కనే .. నా ప్రక్కనే బెడ్‌లో ఉంది.

పాప ... అనాథ...

"నో" అరిచాను ఆ విషయం మొట్టమొదట విన్న క్షణం.

పాప... ఓ వీరమూర్తి అపూర్వ త్యాగంవల్ల ఒంటరిగా మిగిలిపోయిన పాప అనాథ కావడానికి వీల్లేదు.

"పాపను నాకివ్వండి... నాకు ప్రాణాన్ని దానం చేసినందుకు ప్రతిగా పాపకు జీవితాన్నిచ్చి పాదాలు కడిగి ఋణం తీర్చుకుంటాను."

"ఫార్మాలిటీస్..."

"కానివ్వండి"

రోజులు... రోజులు... అగ్నిగుండంలో రోజులు.

ఓ భయంకరమైన అనుభవాన్ని పొంది జాతి సిగ్గుపడాల్సిన రాక్షస రాజ్యంలో నుండి విముక్తం పొంది—

రైలు లయబద్ధమైన శబ్దం..

చల్లని గాలి...

కిటికీలోనుండి అప్పుడప్పుడే కనిపిస్తున్న వెలుగు ఛాయలు.

ఒడిలో నిద్రిస్తున్న పసిపాప చెరగని చిర్నవ్వు—

ఉన్నట్టుండి ఉలిక్కిపడి పాప కెవ్వున అరిచింది.

"అయ్యో.. పాప" అని చేతితో తడుమబోయాను అలవాటుగా. కుడిచేయి లేదు. మొండి.

పెన్నుతో జీవితాల గురించి కన్నీళ్ళ గురించి రోదనం గురించి రాసే కుడిచేయి.


లేదు.

చటుక్కున రెండు కన్నీటి బొట్లు టపటపా రాలి పాప చెక్కిళ్ళపై బడ్డాయి.

ఎందుకో కిలకిలా నవ్వింది.

కన్నీటి పొరల్లోనుండి ఎదురుగా అప్పుడే ఉదయిస్తున్న సూర్యుడు ఎర్రగా ప్రజ్వరిల్లుతున్న గాయంలా నా హృదయంలా కనబడుతున్నాడు.

కన్నీళ్ళలోని నిశ్శబ్దంలో ఎంత ప్రళయ బీభత్సమో!



*

### భయం

